ఆదిలాబాద్-మంచిర్యాల

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం 17 మే, 2024,
పేజీలు 08





# గ్రీన్ మ్యాట్స్‌తో మొక్కల సంరక్షణ

- నర్సరీల్లో చలువ పందిళ్ల ఏర్పాటు
- ప్రతీరోజు నీటిని అందిస్తున్న వనసేవకులు - రూ.6 నుంచి 10 వేల నిధుల కేటాయింపు
- నేరడిగొండ మండల వ్యాప్తంగా 3.20 లక్షల మొక్కల పెంపకం



**బోథ్ మే 16 సూర్య మేజర్ న్యూస్,**

పదో విడత హరితహారానికి గ్రామాల్లోని నర్సరీల్లో పంచాయతీ సిబ్బంది మొక్కలు పెంచుతున్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున మొలకెత్తిన విత్తనాలు, మొక్కలు ఎండిపోకుండా ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారు. పండ్లు, పూలు, నీడ నిచ్చే మొక్కలతో పాటు వివిధ రకాల మొక్కలను నాటి సంరక్షణ చర్యలు చేపడుతున్నారు. నేరడిగొండ మండలంలోని 32 గ్రామ పంచాయతీల పరిధిలో నర్సరీలను ఏర్పాటు చేసి వివిధ రకాల మొక్కలను పెంచుతున్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని మొక్కలు ఎండిపోకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. మొక్కల పెంపకంలో భాగంగా కవర్లలో విత్తనాలు నాటగా, మొక్కలు ఇప్పుడిప్పుడే పెరుగుతున్నాయి. మొక్కలు ఎండిపోకుండా ప్రతీరోజు నీటి తడులు అందిస్తున్నారు. నర్సరీల్లో పెంచుతున్న మొక్కలపై చలువ పందిళ్లను (గ్రీన్ మ్యాట్స్) రక్షణ కోసం వేయిస్తున్నారు. చలువ పందిళ్ల కోసం ప్రభుత్వం మొక్కల సంఖ్యకు అనుగుణంగా ఒక్కో నర్సరీకి రూ.6 వేల నుంచి రూ.10వేల వరకు నిధులు కేటాయించింది. తరువాయి... 2లో

## జిల్లాలో డెంగ్యూ వ్యాధి, నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**అదిలాబాద్,మే16,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,పాల్గొని గోడ ప్రతులను, ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి సంవత్సరం మే 16 న జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని నిర్వహించు కుంటున్నామని తెలిపారు. డెంగ్యూ అనేది దోమల ద్వారా వ్యాపించే వైరల్ ఇన్ఫెక్షన్. దీని బారిన పడకుండా పరిసరాల పరిశుభ్రత పాటింకాలని కోరారు. వారానికి రెండు సార్లు మంగళ, శుక్ర వారాల్లో డ్రై డే నిర్వహించి, గ్రామాల్లో సంబంధిత అధికారులు వైద్య, విద్య, పంచాయితి, మున్సిపల్, సెర్ప్, మెప్మా, ఆర్ అండ్ బి అధికారులు సమన్వయంతో కలిసి డెంగ్యూ నివారణకు చర్యలు చేపట్టి జిల్లాలో డెంగ్యూ వ్యాధి రాకుండా చూడాలని ఆన్నారు. ముఖ్యంగా హై రిస్క్ ఏరియాలలో ప్రత్యేక శ్రద్ద వహించాలని, ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం, కూలర్లు, టైర్లు, కొబ్బరి బోండాలు, తదితర వాటిని తొలగించాలని, రోడ్ల పైన నీరు లేకుండా చూడాలని,అయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ మిషన్, స్ప్రే మిషిన్ అందుబాటులో ఉండాలని అన్నారు. మున్సిపాలిటీలోని 49 వార్డులలో ,ఫాగింగ్ మిషన్ తిరగాలని, పరిశుభ్రత పాటించేలా మున్సిపల్ అధికారులు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ వైద్యాధికారి నరేందర్ రాథోడ్, మలేరియా అధికారి శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## డెంగ్యూ నివారణ మా బాధ్యత
# సురక్షితమైన రేపటి కోసం

❖ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి, మే 16, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని, “డెంగ్యూ నివారణ మా బాధ్యత - సురక్షితమైన రేపటి కోసం” అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం వేంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత, జిల్లా సర్వేయలెన్స్ అధికారి డా. ఫయాజ్లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో కీటక జనిత వ్యాధులు, దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులను నియంత్రించేందుకు ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని, డెంగ్యూ లాంటి విషజ్వరాల వ్యాప్తిని నివారించేందుకు ప్రజలందరు తమ వంతు బాధ్యత నిర్వహించాలని తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే సమీపంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి తగిన చికిత్స తీసుకోవాలని తెలిపారు. తరువాయి... 5లో



## విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పనులు పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



5 లో

# గ్రీన్ మ్యాట్స్ తో మొక్కల సంరక్షణ

మొదటి పేజీ తరువాయి...

### సేంద్రియ ఎరువులు వినియోగిస్తూ

నర్సరీలో మొక్కల సంరక్షణకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.ప్రతీ నర్సరీలో జీవామృతం తయారు చేయిస్తున్నారు. మొక్కలు చనిపోకుండా ఆరోగ్యంగా ఉండేందుకు గాను సేంద్రియ ఎరువులను వినియోగిస్తున్నారు. ఎండ తీవ్రత కోసం నర్సరీల పైభాగాన చలువ పందిళ్లు వేయించారు. ప్రతీరోజు



ఉదయం, సాయంత్రం సమయాల్లో మొక్కలు వాడిపోకుండా పంచాయతీ సిబ్బందితో ట్యాంకర్లతో నీటిని పోయిస్తున్నారు.

### ఒక్కో నర్సరీలో 10 వేల చొప్పున..

వర్షాలు సమృద్ధిగా కురవాలని, వాతావరణ సమతుల్యత కాపాడేందుకు,పల్లెలు పచ్చదనంతో ఉండాలన్న లక్ష్యంతో హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండలంలోని 32 గ్రామ పంచాయతీల్లో 32 నర్సరీలను ఏర్పాటు చేశారు. పదో విడత హరితహారంలో భాగంగా ఒక్కో నర్సరీలో 10 వేల చొప్పున మండలంలో మొత్తం 3.20లక్షల మొక్కలను నాటే లక్ష్యాన్ని అధికారులు నిర్దేశించారు. ప్రతీ గ్రామంలో మొక్కల సంరక్షణకు వన సేవకుడిని నియమించారు. వీరు నర్సరీల్లో విత్తనాలు వేసిన మొదలు మొక్కలుగా ఎదిగే వరకు చర్యలు తీసుకుంటున్నారు. మొక్కల మధ్య పెరిగిన కలుపును ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో మొలకెత్తని విత్తనాలను తొలగించి ఇతర మొక్కలు పెంచుతున్నారు. అందులో భాగంగా పండ్లు, పూలు, నీడనిచ్చే తదితర మొక్కలను పెంచుతున్నారు.

### మొక్కలను సంరక్షించాలి...

**రాజ్ వీర్ ఎంపీడీఓ,నేరడిగొండ**

వేసవి కాలం దృష్ట్యా నర్సరీల్లో పెంచుతున్న మొక్కలు ఎండిపోకుండా గ్రీన్ మ్యాట్లు ఏర్పాటు చేయించాం. హరితహారం కార్యక్ర మాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నాం. ప్రతీ ఒక్కరూ హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలి.

## జాతీయ డెంగ్యూ దినోత్సవం

**వాంకిడి, మే 16,సూర్య మేజర్ న్యూస్,**

ప్రతీ ఒక్కరు డెంగ్యూ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని మండల వైద్యాధికారి వినయ్ ఉద్దె అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని నిర్వహించి వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. ఏ డిస్ ఈ జిప్ట్ అనే దోమ కుట్టడం వల్ల డెంగ్యూ సోకుతుందని, జ్వరం, తల నొప్పి, కీళ్ల నొప్పులు, ఆకలి మందగించడం, వాంతులు వంటి లక్షణాలు కన్పిస్తాయని తెలిపారు. రానున్న వర్షా కాలంలో దోమల వ్యాప్తి పెరిగే అవకాశాలు ఎక్కువ ఉండటంలో ఇంటి పరిసరాలపై దృష్టి సారించి 'పారిశుద్ధ్యానికి ప్రాధాన్యతను కల్పించాలని సూచించారు. పరిసరాల్లో నీళ్లు నిల్వా ఉండటం వల్ల దోమలు లార్వాలను ఉత్పత్తి చేస్తాయని పాత టైర్లు, వర్లు, పూల కుండీలలో నీరు నిల్వా లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం రవిదాస్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి పెండోర్ రవి దాస్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## పదవ తరగతిలో 10/10జిపిఎ సాధించిన విద్యార్థికి ఘనంగా సన్మానం



**భైంసా,మే 16,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాల 10వ తరగతి విద్యార్థి జాదవ్ అషుతోష్ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 10/10 జీపీఏ సాధించినందుకు గాను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రావు పటేల్ ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎంఏ.జబ్బర్,పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గంధం సాయినాథ్,పాఠశాల నర్సింగ్ ఆఫీసర్ చాతరాజు దీప్తి, పాఠశాల వార్డెన్ ఏజాజ్,విద్యార్థి తండ్రి రోహిదాస్, బిజెపి నాయకులు సుభాష్,రామక్రిష్ణ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### అడెల్లి పోచమ్మ ఆలయంలో

# ఘనంగా యజ్ఞయాగాలు



**కుబీర్,మే 16,సూర్య మేజర్ న్యూస్**

కుభీర్ మండల కేంద్రంలోని అడెల్లి పోచమ్మ ఆలయంలో బ్రహ్మోత్తములు 20 జంటలతో యజ్ఞయాగాలు,అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ రైతులు పండించే పంటలకు సరిపడ వర్షాలు కురవాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజి ఎంపీపీ బోయిడి విఠల్,మాజి ఎంపీటీసీ వసంత్,సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుభీర్ మండల చైర్మెన్ సాప పండరి,నాయకులు బంక బాబు,నారా పరశురాం,తిప్ప మహేష్,కమిటి సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.పూజ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## విలేకరుని బెదిరించిన వ్యక్తి పై చర్య తీసుకోవాలి

**- టిడబ్ల్యూజె ఎఫ్ జిల్లా అధ్యక్షులు పుప్పాల దేవిదాస్.**

**సారంగాపూర్ ,మే 16 ,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా, సారంగాపూర్: మండల నవతెలంగాణ పత్రిక విలేఖరి లక్ష్మీ నారాయణ ను బెదిరించిన వ్యక్తి పై చర్య తీసుకోవాలని టిడబ్ల్యూజె ఎఫ్ జిల్లా అధ్యక్షులు పుప్పాల దేవిదాస్ డిమాండ్ చేశారు.అక్రమంగా చెరువులో మట్టి తరలింపు పై "యథేచ్ఛగా మట్టి దందా" శీర్షిక. వార్తలు రాస్తే తవ్వాకాలకు పాల్పడిన మాజీ కో ఆప్షన్ సభ్యులు ప్రజా ప్రతింది, షేక్ హైమద్ అనే వ్యక్తి చంపేస్తానని బెదిరించడం సరికాదన్నారు. సదరు వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది.వెంటనే సదరు వ్యతిపై చర్య తీసుకోవాలి. లేని



పక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలను తీవ్రతరం చేస్తామన్నారు.అక్రమ మట్టి, మొరం తవ్వాకాలకు పాల్పడిన వ్యక్తి పై అధికారులు చర్య తీసుకోవాలి.

## రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**- ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**బోథ్ మే 16 సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసిన తెలంగాణా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వమని ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఆరోపించారు.గురువారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి.ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పి రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ బోథ్



నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వమని రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా, రాష్ట్ర రైతాంగానికి మద్దతుగా గురువారం పత్రిక ప్రకటన విడుదల చేసారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ బేషరతుగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం వరి ధాన్యం మద్దతు ధరపై రూ. 500/- బోనస్ చెల్లించి అన్ని రకాల వడ్లను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఎవరు అధైర్య పడొద్దు మీ పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని, కేసీఆర్ రైతుల పక్షాన ఉంటారన్నారు.మీకు ఏ కష్టం వచ్చినా మీరు ఎక్కడికి పిలిచినా రావడానికి మా పార్టీ యంత్రాంగం మొత్తం సిద్ధంగా ఉందని అన్నారు ప్రజలకు నేను ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను అని అన్నారు.బోథ్ నియోజకవర్గంలో వివిధ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఉన్న తడిసిన జొన్నలను ప్రభుత్వం త్వరగా కొనుగోలు చేసి రైతులకు సకాలంలో డబ్బులు అందించాలి అని అన్నారు.

## ధరణి దరఖాస్తులకు మోక్షం రాదా?

**మంచిర్యాల టౌన్,మే 16,సూర్య మేజర్ న్యూస్**

రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి రావడంతోనే మొదట ధరణిని రద్దు చేసి రైతుల భూ సమస్యలనిట్నీ శాశ్వత పారిష్కారం దిశగా చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు.అందుకు అనుగుణంగా మార్చి 1నుండి మార్చి 10వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్,పట్టా పాస్ బుక్, పేరు సరిచేయడం,ధరణిలో టెక్నికల్ తాపీదలను సరిచేయడానికి దరఖాస్తులను తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ధరణి తెలంగాణ మాడ్యూల్33(టిఎం33)లో భూమి క్లాసిఫికేషన్ మార్పు కోసం దరఖాస్తు చేసుకున్న రైతు సమస్య నేటివరకు పరిష్కారం కాలేదు. అయితే ధరణిలో ఉన్న గంధరగోళం ఏంటి అంటే భూ సమస్య చిన్నదైన,పెద్దదైనా,క్షేత్ర స్థాయి నుండి తహసీల్దార్,ఆర్డీఓ,జిల్లా కలెక్టర్ వరకు దరఖాస్తు వెళ్లి, వారి, అప్రూవల్ రావాలి,ఆలా రావాలంటే నెలల వ్యవధి పడుతుంది. రైతులు తమ భూమి సమస్య పరిష్కారం కోసమే తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయంల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరుగుతూ ఆశగా ఎదురుచూస్తున్నారు.ఒక దరఖాస్తు ఒక కార్యాలయంలో నెలల తరబడి ఎటువంటి చెర్యలకు నోచుకోకుండా ఉండడం,అధికారులు తమ చేతులో ఏమిలేదని తమ పని తాము చేస్తున్నమని పై కార్యాలయంలో మీ దరఖాస్తు ఆగింది వెళ్లి చూసుకోగలరని చెపుతున్నారు. ఒక చిన్న సమస్యకు 6నెలలు అయినా పరిష్కారం కాకపోతే రైతులు తమ భూమి తమకు దక్కుతుందో లేదో అని భయ ఆందోళనకి గురవుతున్నారు.



జిల్లాకు సరిపడా విత్తనాలను

# అందుబాటులో ఉంచాలి

**- వానాకాలం 2024 సాగుకు సన్నద్ధం కావాలి**

**- ఈ నెల 18 లోపు విత్తనాల యాక్షన్ ప్లాన్ తయారు చేయాలి - జిల్లా కలెక్టర్ రాజర్షి షా**





**అదిలాబాద్ మే 16 సూర్య మేజర్ న్యూస్**

వానాకాలం 2024 సాగుకు సన్నద్ధం కావాలని,జిల్లాకు సరిపడా విత్తనాలను అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా,అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విత్తన,ఎరువుల డీలర్లతో నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు.ఈ నెల 18 లోపు విత్తనాల యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు.మండలాల పరిధిలో ప్రతి మంగళవారం,శుక్రవారం సమావేశాలు జరపాలన్నారు.నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని సూచించారు.విత్తన కంపెనీల,ఎరువుల డీలర్లు,వచ్చే వానాకాలం 2024 సాగుకు సన్నద్ధం కావాలని, సీజన్ లో రైతులకు అవసరమైన విత్తనాలు,ఎరువులను ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని ఆన్నారు.డీలర్లు షాపు కు సంబంధించిన లైసెన్స్ లు తప్పనిసరిగా వుండాలని, విత్తనాలు, ఎరువులు షాప్‌లో ఉన్న స్టాక్ ను రోజు వారిగా నమోదు చేసి వీటికి సంబందించిన బిల్ బుక్, రిజిస్టర్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మరాదని, గడువు ముగిసిన విత్తనాలు, ఎరువులు అమ్మరాదని సూచించారు.అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఎక్కడా కూడా విత్తనాలు, ఎరువుల కొరత ఉండకూడదని,జిల్లాకు సరిపడా విత్తనాలను, ఎరువులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.నకిలి పత్తి విత్తనాలు సరఫరా చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రెండు రోజుల్లో విత్తనాలు ఎరువుల పూర్తి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అభిజ్ఞన్, వ్యవసాయశాఖ అధికారి పుల్లయ్య, ఏడి లు, ఏ ఓ లు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు కొరకు దరఖాస్తుల స్వీకరణ చేనేత ,జౌళిశాఖ సంచాలకులు ఎస్. చరణ్

**ఆసిఫాబాద్, 16 మే సూర్య మేజర్ న్యూస్**

ప్రతిష్టాత్మక కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్రస్థాయి అవార్డు కోసం అర్హత గల చేనేత కార్మికుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎస్. చరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈ అవార్డులు ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. చేనేత రంగంలో విశిష్ట ప్రతిభ మరియు నైపుణ్యం కనపరచిన, అలాగే చేనేత రంగంలో విశిష్ట సేవలు అందించిన చేనేత కళాకారులకు ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన చేనేత కళాకారులు ఈనెల 20-05-2024లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ, మార్గదర్శకాలు, ఇతర వివరాల కోసం ఆన్లైన్లో %షుషు.్ఘుఅంత్రీశీపీఎం.అఱఏ.అఱ% వెబ్ సైట్లో పాటు, ఇతర వివరాల కొరకు జిల్లా సహాయ సంచాలకులు చేనేత మరియు జౌళి శాఖ కార్యాలయం పొన్నం కాంప్లెక్స్, మంకమ్మ తోట, కరీంనగర్ లో సంప్రదించవచ్చునని, ఫిజికల్ దరఖాస్తును నిర్ణీత సమయంలోగా వీవర్స్ సర్వీస్ సెంటర్- హైదరాబాద్లో సమర్పించాలని తెలిపారు.

## ఈదురు గాలులు.. వర్షం హెూరు



**జైనూర్ మే 16 సూర్య మేజర్ న్యూస్**

నార్నూర్ మండలంలోని ఇలియాస్ నగర్ గ్రామంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది.కేంద్రంలో ఎడతెరిపి లేకుండా వర్షం భారీగా కురుస్తోంది. గురువారం ఉదయం నుండి ఆకాశం మేఘావృతమై ఉండి ఒక్కసారిగా భారీ వర్షం పడుతుండడంతో వివధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చిన గ్రామస్తులు ఎక్కడివారు అక్కడే ఇరుక్కుపోయారు. భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. గ్రామంలో గాలి వాన భీభత్సంతో చెట్లులు ఇళ్ళు ధ్వంసమయ్యాయి. ఈదురు గాలులకు నివాసాలపై ఉన్న రేకులు ఎగిరిపోయాయి. ఫలితంగా వర్షానికి ఇళ్లలోని సరుకులు తడిసిపోయి నివాసితులు ఇబ్బందుల పాలయ్యారు.

## సమ్మర్ క్రీడా కోచింగ్ క్యాంపు ప్రారంభం

**ఆసిఫాబాద్ ప్రతినిధి 16 మే సూర్య మేజర్ న్యూస్**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 31 వరకు నిర్వహిస్తున్న సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ ను ఆసిఫాబాద్ లోని గిరిజన క్రీడ పాఠశాలలో ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్. రమాదేవి ప్రారంభించారు 2023-24 సంవత్సరంలో కొమరం భీమ్ మంచిర్యాల జిల్లాలో ఆశ్రమ పాఠశాలలో చదువుతూ క్రీడల్లో అత్యంత ప్రతిభ కనపరిచిన వారిని 60 బాలురను, 60 బాలికలను, ఇప్పటికే ఎంపిక చేసామని గిరిజన క్రీడల అధికారి బండ మీనారెడ్డి తెలిపారు, కావున ఎంపికైన క్రీడాకారులందరూ ఈరోజు హాజరు అయినారు. ఈ వేసవి శిబిరాన్ని సద్వినియోగం



చేసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏటీడీఓ క్షేత్రయ్య, జైనూర్ ఏటీడీఓ పురుషోత్తం, ఏసిఎంఓ. ఉద్ధవ్, జీసిడిఓ.శకుంతల ,క్రీడా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్ కృష్ణారావు, హెచ్ డబ్ల్యు ఓ విజయశాంతి, పీడీ కృష్ణమూర్తి, పి ఈ టి లు గుండం లక్ష్మణ్, పెందూరు మంగవతి, శ్రీనివాస్, సుభాష్, సుమలత, కోచులు విద్యాసాగర్ తిరుమల్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సహాయం అందజేత

**నిర్మల్,మే 15, సూర్య మేజర్ న్యూస్**

ప్రమాదంలో గాయపడ్డ మిత్రునికి చిన్ననాటి స్నేహితులు బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో బాగులవాడకు చెందిన పోతలింగం అనే వ్యక్తి వెల్డింగ్ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు కాలికి గాయం కావడంతో నడవలేని స్థితికి చేరాడు. దీంతో ఆయన చిన్ననాటి మిత్రులు మహాలక్ష్మి మిత్రమండలి సభ్యులు ఆయనకు రూ.11 వేల ఆర్థిక సాయం అందజేశారు.



## ఉచిత డిగ్రీ విద్య,ఉద్యోగం కోసం దరఖాస్తులు ఆహ్వానం



**మంచిర్యాల టౌన్,మే 16, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రం లోని వివేకవర్ధిని డిగ్రీ,పీజీ కళాశాలలో ఇంటర్మీడియట్ ఏదైనా సైన్స్ గ్రూపులో 60 శాతం మార్కులతో,ఈ సంవత్సరం పాసైన విద్యార్థులకు ఎంఎస్ఎన్ లాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఉద్యోగంతో పాటు ఉచిత విద్య అందించే నిమిత్తం ఆదివారం మే 19న ఉదయం 9 గంటల నుండి దరఖాస్తులు స్వీకరణతో పాటు ఉద్యోగ ఎంపిక కార్యక్రమం చేపడుతున్నట్లు కార్యక్రమాన్ని నిర్వాహకులు అభినవ స్వచ్ఛంద సేవా సంస్థ,ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్,సింగరేణి మాస్టర్ మోటివేటర్స్ బృందం,వివేకవర్ధిని విద్యాసంస్థలు తెలియజేశారు.ఈ అవకాశాన్ని అర్హత గల విద్యార్థులు ఉపయోగించుకొని ఉచిత,విద్య, భోజనము వసతితోపాటు జీతంతో కూడిన ఉద్యోగం అవకాశాన్ని పొందగలరని కోరారు.ఇతరవివరాలకు సంప్రదించగలరు 9440243777, 8074771108,6303204295.ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్,ఏ నవీన్ రెడ్డి,వివేకవర్ధిని డిగ్రీ,పీజీ కళాశాల కరస్పాండెంట్ డా.చంద్రమోహన్ గౌడ్ ఉదారి,ప్రిన్సిపాల్ ఆర్ శ్రీనివాస్,అధ్యాపకులు షరీనా బేగం,తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ జర్నలిస్టులకు న్యాయం చేయాలి

**- ట్రైబల్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షుడు ఎల్ రమేష్**

**- జైనూర్ ఏస్ఐ సందీప్ కుమార్‌కు పిర్యాదు చేస్తున్న ట్రైబల్ జర్నలిస్టులు**



**జైనూర్ మే 16 సూర్య మేజర్ న్యూస్**

జైనూర్ కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నికల ఇరు వర్గాల వాగ్వాదంలో ట్రైబల్ జర్నలిస్టుల చరవాణులు లాక్కొని వారికి నానా బూతులు తిట్టిన ముగ్గురు అనుచరులపై అట్రాసిటీ కేస్ నమోదు చేసి జర్నలిస్ట్లకు న్యాయం చేయాలని జైనూర్ ఎస్ఐ సందీప్ కుమార్‌కి పిర్యాదు చేసార తమ వృత్తిలో ఆటంకం కలిగించిన ముగ్గురు నిందితులపై తక్షణమే చర్యలు తీసుకొని ట్రైబల్ జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎప్పుడు జర్నలిస్టుల పై దాడి జరుగక కుండా,చేసిన వారికి తగిన బుద్ధి చెప్పాలని ట్రైబల్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు ఎల్ రమేష్ కోరారు.

## ఈ నెల 18న జిల్లా ప్రజా పరిషత్తు సర్వసభ్య సమావేశం

**- జిల్లా ప్రజాపరిషత్తు ముఖ్యకార్యనిర్వహణ అధికారి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 16 మే సూర్య మేజర్ న్యూస్**

భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రజాపరిషత్తు సర్వసభ్య సమావేశం ఈ నెల 18 వ తేదీన నిర్వహిసున్నట్లు జిల్లా ప్రజాపరిషత్తు ముఖ్యకార్యనిర్వహణ అధికారి ఈ. అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కుమ్రంభీం ఆసిఫాబాద్లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు సర్వసభ్యసమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ఆయా శాఖల అధికారులు తమ నివేదికలతో హాజరు కావాలని తెలిపారు.

కార్మికుల సమస్యలు

## వెంటనే పరిష్కరించాలి

- జెట్టి శంకర్ రావు శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్



**శ్రీరాంపూర్, మే 16, సూర్య మేజర్ న్యూస్:**
ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ మినిమం వేజెస్ కార్పొరేషన్ బోర్డ్ చైర్మన్ బి జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం రోజున ఉదయం 7 గం లకు ఐ కె 1ఏ, ఓసీపీ ని శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ నాయకులు సందర్శించారు. వారు ప్రతి డిపార్ట్ మెంట్ కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకుని గని మేనేజర్కి ఆ సమస్యలను వివరించడం జరిగింది ఓసిపిలో పనిచేస్తున్న కార్మికులకు క్వారీలో వెళ్ళడానికి వెహికల్ సౌకర్యం కల్పించాలి అని, కార్మికులకు రెస్ట్ హాల్ను ఏర్పాటు చేయాలి అంటూ,అలాగే క్యాంటీన్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ కార్మికులకు సరిపోయే విధంగా పెద్ద రూమ్లో ఏర్పాటు చేయాలి అని అన్నారు. కార్మికులకు అందుబాటులో వాష్ రూమ్లు ఏర్పాటు చేయాలి అని, లాకర్ సౌకర్యాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని గని మేనేజర్ కి చెప్పడం జరిగింది వారు స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర బ్రాంచ్ నాయకులు కలవెనా శ్యామ్, తూమ్ జీవన్ రావు, శ్రీనివాస్, ఎం సుధాకర్,బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రెటరీ బాలకృష్ణ పిట్ సెక్రెటరీ రామచందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన కాలువ

- చోద్యం చూస్తున్న అధికారులు

**బోథ్, మే 16, సూర్య మేజర్ న్యూస్**
బోథ్ మండల కేంద్రంలో భూములకు రేట్లు పెరుగడంతో కాలువలను కూడా రియల్టర్లు విడిచి పెట్టడం లేదు.మండల కేంద్రంలోని సాయినగర్ పక్క గుండా పోయే కాలువను ఆక్రమించారు. బోథ్ ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న వ్యవసాయ భూములను కొందరు రియల్టర్లు కొనుగోలు చేసి,వాటిని ప్లాట్లు గ మార్చి అమ్ముతున్నారు , ప్లాట్ల సైజు పెంచడం కోసం కాలువను యదేచ్చగా ఆక్రమిస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదని రైతులు, సాయినగర్ ప్రజలు, ఆరోపిస్తున్నారు.కొన్ని రోజుల ముందు ఎటువంటి అనుమతులు తీసుకోకుండా కాలువ కట్టను ట్రాక్టర్ డోజర్ సహాయంతో చదును చేసి తమ ప్లేట్లలో కలుపు కున్నారు. దీనివల్ల వర్షాకాలంలో కాలువ పక్కనే అనుకోని ఉన్న సాయి నగర్ కాలనిలోకి గాని పంట చెలకు గాని నీళ్ళు పోయే ప్రమాదం ఉందని ఇటు కాలనీ వాసులు అటు రైతులు బయపడు తున్నారు.ప్రధాన కాలువ ఇరువైపుల కాలువ మధ్యలో నుంచి 12 ఫీట్లు ఉండాల్సి ఉండగా ,కాలువ మట్టికట్టలను , కాలువలను ఆక్రమించి పనులు, గత కొంత కాలంగా జరుగుతుండటం విశేషం , అధికారుల నిర్లక్ష్యం వలన కాలువ కబ్జాలకు గురి అవుతున్నా ,పట్టింపు లేదని రైతులు, సాయినగర్ వాసులు ఆరోపిస్తున్నారు.



పిల్లలు సమయాన్ని వృధా చేయకుండా

## కథల పుస్తకాలు చదవాలి

- రూమ్ టు రీడ్ కో ఆర్డినేటర్ ఉదయశ్రీ



**ఇచ్చోడ,మే 16 సూర్య మేజర్ న్యూస్:**
కథలతో కూడిన పుస్తకాలు చదవడం మూలంగా విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుందని ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ ,బజార్ హత్నూర్ మండలాల రూమ్ టు రీడ్ కోఆర్డినేటర్ ఉదయశ్రీ పేర్కొన్నారు.గురువారం వేసవిలో సమయం వృధా కాకుండా పఠనాభివృద్ధి ని పెంపొందించడానికి రూమ్ టు రీడ్ వారు వినూత్నమైన ఆలోచనలతో ముందుకు వచ్చారన్నారు. విద్యార్థులు 040- 45209722 నంబర్ కు ఫోన్ చేసి రోజుకు ఒక కొత్త కథను విని అవకాశాన్ని కల్పించారని, అంతేకాకుండా పిల్లల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వెబ్సైట్ ద్వారా తమకు నచ్చిన భాషలో కథలన్నీ ఎప్పుడైనా ఎక్కడైనా చదువుకుని సౌకర్యం ఉందన్నారు. కథల పుస్తకాలు చదవడం ద్వారా ఆలోచనశక్తి, ఊహాశక్తి, రచన ఆసక్తి , పెరుగుతుందని అన్నారు.కథలు వింటూ, చదువుతూ వేసవిలో క్రొత్త పదాలను నేర్చుకునే అవకాశం ఉందని, ఈరోజు ప్రతి గ్రామంలో సమ్మర్ క్యాంప్ ఏర్పాటుచేసి పిల్లలకు కథల గురించి వివరిస్తూ, పిల్లల్ని భాగస్వామ్యం చేయడం జరుగుతుందని అన్నారు. కమ్యూనిటీలో కూడా తల్లిదండ్రులను, పిల్లలకు అవగాహన కల్పించడం జరుగుతుంది అని, ఇప్పటివరకు ఇచ్చోడ మండలంలోని గేర్జం ,జామిడి, అడిగామ కే ఎస్సీ కాలనీ, ఇచ్చోడ ఎస్సీ కాలనీ, బజార్ హత్నూర్ మండలంలోని బోస్రా, ప్రాథమిక పాఠశాలలో నిర్వహించడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో సిఆర్పి శ్యాంసుందర్,కూడా పిల్లలకు కథల గురించి తెలియజేస్తూ పిల్లలను చదివించడం జరిగిందని సూచించారు. ధర్మపురి గ్రామంలో పిల్లలను వేసవికాలంలో సమయం వృధా చేయకుండా పిల్లలతో కథల పుస్తకాలను వినియోగించడం జరిగిందన్నారు. ఈ కమ్యూనిటీలో తల్లిదండ్రులు,అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు,పాల్గొన్నారు.

## నిరసన చేపట్టిన బీఆర్ఎస్ నాయకులు

**నిర్మల్ ,మే 16, సూర్య మేజర్ న్యూస్**
వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పిలుపుమేరకు గురువారం నిర్మల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పేరుకుపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదని ప్రభుత్వంపై మండిపడ్డారు.వర్షాలతో వరి రైతులతో పాటు ఇతర పంటలను పండించిన రైతులు నష్టపోతున్నారని అన్నారు.రైతులు నష్టపోకుండా ఉండాలంటే వెంటనే రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జూన్ 8న జాతీయ లోక్ అదాలత్

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.వి.రమేష్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 16 మే సూర్య మేజర్ న్యూస్**
రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించేందుకు జూన్ 8వ తేదీన జిల్లాలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.వి.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు భవన సముదాయంలో జూన్ 8వ తేదీన ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో క్రిమినల్, సివిల్, ప్రి లిటిగేషన్, బ్యాంకింగ్, విద్యుత్, భూ సమస్యలు, వివాహం, కుటుంబ సమస్యలు, మోటార్ వాహనాల ప్రమాదాల కేసులు, చిట్ ఫండ్, చెక్ బౌన్స్ ఇతర అన్ని రకాల కేసులను ఇరు పార్టీల మధ్య రాజీమార్గం ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారంతో కాలం వృధా కాకుండా ఆర్థికంగా కూడా లాభం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం మొదటి బెంచ్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం.వి. రమేష్, 2వ బెంచ్ లో సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. యువరాజు, 3వ బెంచ్ లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ జె. అనంతలక్ష్మి న్యాయాధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. జూన్ 8వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమ నిర్వహణపై ఈ నెల 17వ తేదీన మధ్యాహ్నం జిల్లా కేంద్రంలోని కోర్టు భవన సముదాయంలో గల ప్రిన్సిపల్ డిస్ట్రిక్ & సెషన్స్ జడ్జ్ కోర్టు హాల్ నందు పోలీసు ఉన్నతాధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

### బిజెపి జిల్లా నాయకుడు ఆసిఫాబాద్ జెడ్పీటిసి జన్మదిన వేడుకలలో పాల్గొన్న బిజెపి ఎస్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**సిఫాబాద్ ప్రతినిధి 16 మే సూర్య మేజర్ న్యూస్**
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రములో బిజెపి జిల్లా నాయకులూ ఆసిఫాబాద్ జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్ రావు జన్మదిన వేడుకలు సందర్భంగా ఆయన నివాసంలో వేడుకలకు ముఖ్య అతిథిగా బిజెపి ఎస్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి & ఆసిఫాబాద్ నియోజక వర్గం ఇంఛార్జి కోట్నక విజయ్ కుమార్ హాజరై శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరపాలని నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో గడపాలని బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తు రాజకీయంగా కుడా మరింత ఎదగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఖాంద్రే విశాల్, ఆసిఫాబాద్ ఎంపిపి మల్లికార్జున్ బిజెపి సీనియర్ నాయకులూ అయన అభిమానులు జిల్లా మండలాల నాయకులూ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కేంద్రంలో దోస్త్ సహాయ కేంద్రం ప్రారంభం

**నిర్మల్ ,మే 16, సూర్య మేజర్ న్యూస్**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మల్ లో అడ్మిషన్ల ప్రక్రియను, జిల్లా స్థాయి దోస్త్ సహాయక కేంద్రాన్ని ప్రిన్సిపల్ డాక్టర్. భీమా రావు గురువారం ప్రారంభించారు.దోస్త్ ప్రక్రియ ద్వారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశం పొందవచ్చని సూచించారు. విద్యార్థులకు ఏమైనా సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే సహాయక కేంద్రంలో పరిష్కారం పొందవచ్చన్నారు. జిల్లాలోని విద్యార్థులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



డెంగ్యూ నివారణ మా బాధ్యత

# సురక్షితమైన రేపటి కోసం

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

మొదటి పేజీ తరువాయి...

డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా నివాస ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, మురుగు కాలువలలో నీరు నిల్వ ఉన్నట్లయితే ఆయిల్ బాల్స్ చల్లాలని, ఇంటి పరిసరాలలో




ఎక్కడా చెత్త లేకుండా శుభ్రపరుచుకోవాలని, ప్రతి మంగళ, శుక్రవారాలలో డ్రైడే పాటించి దోమలను లార్వా దశలోనే నిర్మూలించేలా ప్రజలు సహకరించాలని తెలిపారు. ఆరోగ్య, అంగన్వాడీ కార్యకర్తలు, స్వచ్ఛంద మహిళా ఆరోగ్య కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్ళి వ్యాధి లక్షణాలను పరిశీలించి, ఉన్నట్లయితే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించడం జరుగుతుందని, వసతిగృహాలు, పాఠశాలల్లో శుభ్రతపై వివరించడమే కాకుండా పాటించేలా పర్యవేక్షించాలని తెలిపారు. వ్యాధి నిర్ధారణ కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేసిన కిట్ల ద్వారా ప్రాథమికంగా నిర్ధారించడం జరుగుతుందని, జిల్లా ఆసుపత్రిలో టి-హబ్లో నిర్ధారణ కొరకు పరీక్షలు చేయించుకోవాలని, ఎలాంటి భయాందోళనలకు గురి కావలసిన అవసరం లేదని, డెంగ్యూ నివారణ దిశగా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నివాస ప్రాంతాలు, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు లహరి, ప్రశాంతి, ఎస్.యు.ఓ.లు, నాన్దేవ్, సత్యనారాయణ, రవీందర్, హెచ్.ఈ. అల్లాడి శ్రీనివాస్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లాలో ఆర్ఎంపీ&పిఎంపి లపై తనిఖీలు ఆపి వేయాలి

**మంచిర్యాల,16మే,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లాలో ఆర్.ఎం.పి. & పి ఎం.పి సభ్యులపై నిన్న బుధవారం రోజునుండి టీఎస్.ఎం.సి.అండ్ ఎన్ఎంసి.వారు ఆకస్మిక తనిఖీలు చేయడం,కేసులు నమోదు చేయడానికిగాను నిరసనగా గురువారం నుండి ప్రథమ చికిత్స కేంద్రాలను బంద్ చేయడం జరుగుతున్నదని జిల్లా అధ్యక్షులు బి. రాజమౌళి ,జిల్లా ప్రధాన కార్యదర్శి పి. రామచందర్ అన్నారు. ఈ విషయంలో సభ్యులందరూ ఆందోళనకు గురై అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకొని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగినదని, అతి సామాన్యమైన జీవితం గడిపే గ్రామీణ వైద్యులపై అధికారులు ఇలా చేయడం, భయభ్రాంతులకు గురి చేయడం ఆందోళనకరమైన విషయం, ప్రభుత్వం ,అధికారులు తగు రీతిగా స్పందించి ఈ దాడులను ఆపాలని గ్రామీణ వైద్యులుగా కోరుతున్నామని అన్నారు. ఈ సమావేశంకి జిల్లాలోని దాదాపు 80 మంది గ్రామీణ వైద్యులు బందుకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆర్ఎంపి.& పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు ఎన్. ధనంజయ ఉపాధ్యక్షులు ఆర్. రాజేశం కోశాధికారి కె. రామన్న,ఆర్ఎంపి,పిఎంపి.వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



విద్యా సంవత్సరం ప్రారంభంలోగా

# పనులు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 16 మే సూర్య మేజర్ న్యూస్**

వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యేలోగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులను పూర్తి చేసే విధంగా అధికారులు



సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ లతో కలిసి విద్యాశాఖ అధికారులు, మండల నోడల్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో పాఠశాలల అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని 685 ప్రభుత్వ పాఠశాలలను చేపట్టవలసిన పనులను ప్రారంభించి 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యేలోగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, మూత్రశాలలు, సౌచాలయాలు, విద్యుత్ సంబంధిత పనులు, నియంత్రిక బోర్డులు, ఫ్యాన్లు తదితర పనులను పూర్తి చేయాలని తెలిపారు. బోర్ వెల్స్ మరమ్మత్తులు, ట్యాంకుల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ వహించి త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, బాలికల కొరకు ప్రత్యేక మూత్రశాలల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేయాలని తెలిపారు. పాఠశాలలలో నెలకొన్న చిన్న, పెద్ద మరమ్మత్తు పనులపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరంలో తరగతులు ప్రారంభం అయ్యే లోగా విద్యార్థినీ విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించే విధంగా విద్యాశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, విద్యాశాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్ నాయక్

**ఖానాపూర్ రూరల్,మే 16,సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావత్ గోవింద నాయక్ గురువారం మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా



అదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క గెలుపు కోసం గత 2 రెండు నెలలుగా క్షేత్రస్థాయిలో కష్టపడినా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, అనుబంధ సంఘ నాయకులకు ,జిల్లా ప్రజా ప్రతినిధులకు, మండల అధ్యక్షులు, మండల ప్రజా ప్రతినిధులకు, గ్రామ అధ్యక్షులకు, గ్రామ ప్రజాప్రతినిధులకు,ఉన్నత అధికారులకు, పోలీసు అధికారులకు ,మీడియా మిత్రులకు.ముఖ్యంగా అదిలాబాద్ పార్లమెంట్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క గెలుపుకై అహర్నిశలు శ్రమించి కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. తెలంగాణ మొత్తంలో దాదాపు 14 సీట్లు గెలిపించుకోవడం ఖాయం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని అని చెప్పారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి అవ్వడం ఖాయమని అన్నారు.

## రబింద్ర విద్యార్థులకు సన్మానం

**ముధోల్, మే16 ,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రంలోని రబింద్ర పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు 10కి 10 జీపీఏ సాధించి ముధోల్ మండలంలో అత్యధిక ఫలితాలు సాధించిన సందర్భంగా ముధోల్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రావు ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో అభినందించి మెమోంటో



ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా మోహన్ రావు పటేల్ మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో ఉన్నత ప్రతిభ కనబరచడం గర్వకారణం అని అన్నారు. మారుమూల ప్రాంతం అయిన ముధోల్ లో కార్పొరేట్ స్థాయిలో విద్య అందిస్తున్న పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, కరస్పాండెంట్, ఉపాధ్యాయుల కృషి వల్ల విద్యార్థులు ఉత్తమంగా రాణించారని కొనియాడారు. అనంతరం ప్రిన్సిపాల్ సాయినాథ్ మాట్లాడుతూ.. తమ పాఠశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. భవిష్యత్తు లో ఇంకా ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని ఆకాంక్షించారు. మోహన్ రావు ప్రజా ట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్ పోతన్న యాదవ్, చైర్మన్ భీం రావు దేశాయి, ఉపాధ్యాయులు, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి... ప్రాణదాతలుగా నిలువండి -రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రంలో తగ్గుతున్న రక్త నిలువలు

**మందమర్రి టౌన్, మే 16, సూర్య మేజర్ న్యూస్.**

ఒక వ్యక్తి మరొకరికి ఇవ్వగలిగే అత్యంత విలువైన బహుమతి రక్త దానమని, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రంలో రక్త



నిలువలు తక్కువగా ఉన్నాయని, రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలువాలని తలసీమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ గురువారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులు కావడంతో కళాశాల విద్యార్థులు, పట్టణంలోని యువకులు ఊర్లకు వెళ్లడంతో రక్తం ఇవ్వడానికి యువకులు ముందుకు రాకపోవడం, రక్తదాన శిబిరాలు నిర్వహించకపోవడం, పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో యువకులంతా ప్రచారాలకు పరిమితం కావడం తదితర కారణాలతో రక్తదాతలు రక్తదానం చేయడానికి ముందుకు రాకపోవడంతో రక్త నిధి కేంద్రంలో రక్త నిల్వలు తగ్గుతూ వస్తున్నాయని తెలిపారు. దీంతో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు మృత్యువుతో పోరాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రం నుండి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కిడ్నీ డయాలసిస్, అత్యవసర ఆపరేషన్లకు, రక్తహీనత కలవారికి, ప్రభుత్వాసుపత్రిలో రక్తం అవసరం ఉన్న ప్రతి రోగికి,తలసేమియా,సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు ఎటువంటి రుసుము తీసుకోకుండా రెడ్ క్రాస్ సొసైటీ ఉచితంగా రక్తాన్ని అందజేస్తుందని తెలిపారు. పట్టణంలో ఏ బ్లడ్ బ్యాంక్ కూడా ప్రభుత్వ ఆసుపత్రికి ఉచితంగా రక్తం అందజేయడం లేదని తెలిపారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రభుత్వ పాలన అధికారులు, జిల్లా కలెక్టర్, సింగరేణి అధికారులు, పోలీస్ శాఖ అధికారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, రక్తదాన శిబిరాలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న తలసేమియా వ్యాధిగ్రస్తుల కొరకు రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కోరారు. జిల్లాలోని యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలువాలని కాసర్ల రంజిత్ కుమార్ కోరారు.

సూర్య www.suryaa.com

శుక్రవారం 17 మే 2024

## సకాలంలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సరఫరా పూర్తిచేయని వారిపై కఠిన చర్యలు

### - కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్






**నిర్మల్ ప్రతినిధి,మే 16, సూర్య మేజర్ న్యూస్**

సకాలంలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సరఫరా పూర్తిచేయని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మిల్లర్లను హెచ్చరించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్ళు, సీఎంఆర్ సరఫరాపై సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మిల్లరు నిర్దేశించిన గడువులోగా సిఎంఆర్ సరఫరా పూర్తిచేయాలి ఆదేశించారు. నిబంధనలపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత మిలర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మిల్లుల వారీగా లక్ష్యం, పూర్తిచేసిన సరఫరా, నిల్వ ఉన్న ధాన్యం వివరాలను మిల్లర్ల వారిగా సమీక్షించారు. రెవెన్యూ, సివిల్ సప్లయ్ అధికారులు ప్రతీ రోజు క్షేత్ర స్థాయిలో మిల్లులను తనిఖీ చేసి సీఎంఆర్ ప్రక్రియ తీరు, మిల్లులో ధాన్యం నిల్వ, సామర్థ్యం, మిల్లులో నిల్వ ఉన్న ధాన్యం, అన్ లోడింగ్ తదితర అంశాలను పరిశీలించి రోజూవారి నివేదికలను అందజేయాలని సూచించారు. అలాగే ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షించాలని అన్నారు. వారం రోజులుగా సీఎంఆర్ సరఫరా చేయని మిల్లర్లకు నోటీసులు జారీచేయాలని అధికారులను ఆదేశించారు.ఈసమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఆర్ ఓ భుజంగ్ రావు, నిర్మల్, భైంసా ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, డీఎస్ వో నందిత, డీఎం సివిల్ సప్లయిస్ శ్రీకళ, తహసీల్దార్లు, అధికారులు, మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ పై ప్రజలకు అవగాహన కల్పించాలి

**నిర్మల్ ,మే 16, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. డాక్టర్ ధన్ రాజ్ మాట్లాడుతూ.. జిల్లాలో డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. వ్యాధి లక్షణాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఇంటి పరిసరాల్లో దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు వివరించారు.



## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేయడం ఎంతో గొప్పవిషయము

### - టీఎన్జీవోస్ యూనియన్

**నిర్మల్ ,మే 16, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేసినందుకు టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల విధులు నిర్వహించిన ఉద్యోగులకు, ప్రజలకు ఎక్కడా కూడా ఇబ్బంది కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేయడం ఎంతో గొప్పవిషయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి ప్రభాకర్, అసోసియేట్ అధ్యక్షులు శ్రీరామ్ శ్రీనివాస్ జయం, సెక్రటరీ ఎస్ మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రాములు, నిర్మల్



టౌన్ కార్యదర్శి డి శ్రీనివాస్, శ్రీకాంత్, అరుణ్, సుధాకర్, ఇతర అధికారులు, తదితరులు కలెక్టర్ ను కలిసినవారిలో ఉన్నారు.

## బదిలీ వెళ్తున్న కానిస్టేబుల్ కు ఘనంగా సన్మానం




**రామకృష్ణాపూర్, మే 16, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో గత మూడు సంవత్సరాల నుండి సమర్థవంతంగా విధులు నిర్వర్తించి ములుగు జిల్లా కు బదిలీ అయి వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ గిరిబాబుకి ఘనంగా వీడ్కోలు పలికిన ఎస్సై జి.రాజశేఖర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది.

## ఆర్థిక చేయూతనందించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య

**రామకృష్ణాపూర్, మే 16, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణపూర్ అబ్రహం నగర్ ఏరియాకు చెందిన కలవేణ సంపత్ అనే వ్యక్తి మేకలు అమ్ముతూ జీవనం కొనసాగించేవాడు. కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో ఆయన మృతి చెందాడు. సంపత్ కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య మానవత్వంతో స్పందించి 5వేల రూపాయలు ఆ కుటుంబ సభ్యులకు అందజేసి ఉదారత చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రమేష్, పందిన రమేష్, గండి కుమార్, మహిళా నాయకురాలు పుష్ప తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు వైద్య సేవలందిస్తున్న ఆర్ఎంపీ, పిఎంపి లపై టీఎస్ఎంసీ దాడులు సరికాదు

### - మెడికల్ కౌన్సిల్ పేరుతో దాడులు ఆపని పక్షంలో ఆందోళనలు ఉధృతం - తెలంగాణ అనుభవ వైద్యుల సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్



**మందమర్రి టౌన్, మే 16, సూర్య మేజర్ న్యూస్.**

పేద ప్రజలకు వైద్య సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపీ, పిఎంపిలపై తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్(టిఎస్ఎంసి) పేరుతో కొనసాగుతున్న దాడులు సరి కాదని, ప్రభుత్వం కల్పించుకుని దాడులు ఆపని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలంగాణ అనుభవ వైద్యుల సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్ తెలిపారు. గురువారం మందమర్రి పట్టణంలోని ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా వారు హాజరై మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్న ఆర్ఎంపి, పిఎంపీ ల వైద్యశాలలకు మెడికల్ కౌన్సిల్ పేరుతో అధికారులు వెళ్లి వారిని అవమాన పరచడం సరికాదని అసోసియేషన్ రాష్ట్ర కమిటీ తరపున ఇట్టి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మెడికల్ కౌన్సిల్ పేరుతో జరుగుతున్న దాడులపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహలు చొరవ తీసుకొని,వెంటనేదాడులను నిలిపివేయాలని కోరారు. 2009లో మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జిఓ నెంబర్ 1273 తీసుకువచ్చి, ఆర్ఎంపి పిఎంపీలకు శిక్షణ ఇచ్చారని,సర్టిఫికెట్లు ఇచ్చే తరుణంలో అనుకోని పరిణామాలు చోటు చేసుకోవడంతో ఆట్టి కార్యక్రమం అర్ధాంతరంగా నిలిచిపోయిందని గుర్తు చేశారు. అదేవిధంగా ఆర్ఎంపి,పిఎంపిలకు శిక్షణ ఇచ్చి,గుర్తింపు అందిస్తామని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చి, ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఈ అంశాన్ని చేర్చారని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిఓ నెంబర్ 428 ను తీసుకువచ్చి, శిక్షణ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించి,అనంతరం అర్ధాంతరంగా కార్యక్రమాన్ని నిలిపివేశారని ఆరోపించారు. గత ఎన్నికల్లో గెలవకముందు కాంగ్రెస్ పార్టీ సైతం ఎన్నికల మేనిఫెస్టోలో ఈ అంశాలను పొందుపరిచి, ఆరు మాసాల్లో ఆర్ఎంపీ, పిఎంపీ లకు శిక్షణ ఇచ్చి, సర్టిఫికెట్లు ఇస్తామని ఒకవైపు చెబుతూనే, మరోవైపు మెడికల్ కౌన్సిల్ పేరుతో మూకుమ్మడిగా దాడులు చేసి, ఆర్ఎంపీ, పీఎంపీ ల గొంతు కోయ వద్దని కోరారు. వెంటనే ప్రభుత్వం స్పందించి చర్చలు జరిపి ఆర్ఎంపి,పిఎంపీలకు శిక్షణ ఇచ్చి,గుర్తింపు పత్రాలు అందజేయాలని డిమాండ్ చేశారు.ఆర్ఎంపీ,పీఎంపీలు మనో నిబ్బరాన్ని కోల్పోవద్దని, వారికి అండగా ఉంటామని హామీ ఇస్తూ వారికి మనోధైర్యాన్ని కల్పించారు.ఆర్ఎంపీ,పీఎంపీలు వారి పరిధికి మించి వైద్యం చేయవద్దని,దాడులకు భయపడి ఏ ఒక్క వైద్యశాలను మూసివేయొద్దని, మనకున్న పరిధిలో మాత్రమే ప్రజలకు వైద్యం అందించాలని సూచించారు. ఈ దాడులకు వ్యతిరేకంగా రాష్ట్ర రాజధాని వేదికగా పోరాటాలు నిర్వహిస్తామని, ఆర్ఎంపి, పీఎంపీ లకు మద్దతుగా ప్రజాపోరాటానికి దారి తీస్తే గనక జరిగేటువంటి సంఘటనలకు రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ వైద్యాధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిశంకరయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవీందర్, అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి శంకర్, కాంగ్రెస్ నాయకులు తిరుమల్ రెడ్డి, గంప గోవర్ధన్,రమణాచారి,సి హెచ్.పోశం,ప్రకాష్‌రావు,సత్యనారాయణ, అజీజ్, లక్ష్మణ్, మంతెన రమేష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యా సంవత్సరం ప్రారంభంలోగా

## ఏకరూప దుస్తులు సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,మే16, సూర్య మేజర్ న్యూస్ :**

2024-25 విద్యా సంవత్సరంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థినీ, విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. జిల్లాలోని అన్ని మండలాలకు పంపిణీ చేసేందుకు జిల్లా కేంద్రంలోని భవిత కేంద్రానికి చేరుకున్న ఏకరూప దుస్తుల క్లాత్ నిల్వలను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం పున:ప్రారంభం రోజునే విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేయడాన్ని లక్ష్యంగా నిర్దేశించుకొని పూర్తి చేసే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని, సంబంధిత విభాగాలను సమన్వయం చేస్తూ ప్రణాళికబద్ధంగా పనులు చేపట్టాలని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, విద్యాశాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఏకరూప దుస్తుల క్లాతన్ను మండల పాయింట్కు చేర్చి అక్కడి నుండి కుట్టు కేంద్రాలకు తరలించి త్వరగా తయారు చేసే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. మండల విద్యాధికారులు ప్రతి రోజు దుస్తుల తయారీపై పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పోచయ్య, విద్యాశాఖ సమన్వకర్తలు చౌదరి సత్యనారాయణమూర్తి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కడెం ప్రాజెక్టు పనులను పరిశీలించిన సిఈ శ్రీనివాస్



**కడెం ,16మే,సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని కడెం ప్రాజెక్టును గురువారం ఉదయం ఇరిగేషన్ సి ఈ శ్రీనివాస్ సందర్శించి ప్రాజెక్టు మరమత్తుల పనులను పరిశీలించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కడెం ప్రాజెక్టుకు నిధులు కేటాయించి మరమ్మత్తుల పనులను చేపడుతున్న క్రమంలో ప్రాజెక్ట్ అధికారులతో కలిసి సిఈ శ్రీనివాస్ సందర్శించి మరమ్మత్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పనులను వేగవంతంగా చేపట్టాలని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఆయా అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రవీందర్,డిప్యూటీ సీఈ మదు సుధన్ రెడ్డి,ఈఈ విఠల్,ఏఈఈ రవి నాయక్ ప్రాజెక్టు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### కామ్రేడ్ మారోజు వీరన్న స్ఫూర్తితో ఉద్యమిద్దాం

**కడెం సూర్య మేజర్ న్యూస్ :**

కామ్రేడ్ మారోజు వీరన్న వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు పసుపుల వెంకన్న ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విప్లవాల పురిటిగడ్డ,పోరు విత్తనాల మట్టినేల,కరివిరాల కొత్తగూడెంలోని ఒక నిరుపేద కుటుంబంలో కామ్రేడ్ మారోజు వీరన్న జన్మించాడన్నారు.చిన్నతనం నుండే ప్రతి విషయాన్ని సూక్ష్మంగా పరిశీలిస్తూ,ఉన్నత చదువులు చదివి,విద్యార్థి లోకాన్ని ప్రగతిశీల భావాలవైపుమల్లించడంలో ముందున్నడని గుర్తుచేశారు.ఉద్యమాలు నిర్మించి,భారత విముక్తి పోరాటాలలో తన నిర్ణయం విస్పష్టంగా ప్రకటించి,ఆ నిర్ణయ అమలు కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు.ఈక్రమంలో మారోజు వీరన్నను ఆనాటి సర్కార్ బూటకపు ఎదురు కాల్పుల పేర బలిగొందని, మారోజు కలలు గన్న ఆ రోజు కోసం విప్లవ ఉద్యమాలు బలోపేతం చేయడం మన కర్తవ్యమని,ఆయన ఆశయాలను కొనసాగిద్దామని,అందుకు నిరంతరం పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఇందులో పసుపుల వెంకన్న తో పాటు పలువురు యువకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి

**నిర్మల్ ,మే 16,సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా కేంద్రంలోని బాగులవాడ వాల్మీకి నగర్ లో బోనగిరి లక్ష్మణ్ ఇల్లు ఇటీవల షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయింది. విషయం తెలుసుకున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు గురువారం ఆయన్ను పరామర్శించారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆయనకు నూతన గృహం మంజూరు చేయాలని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి, విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు. జిల్లా ప్రచార కమిటీ సభ్యులు రామగిరి రవీందర్, తదితరులున్నారు.

### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వినతి



**నిర్మల్ ,మే 16, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర రెండో పీఆర్సీ పే రివిజన్ కమిషన్ను ప్రతిపాదించాలని తెలంగాణ పీఆర్టీవో నిర్మల్ జిల్లా శాఖ పక్షాన గురువారం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు వినతి పత్రం అందజేశారు. రెండో పీఆర్సీ జూలై నెల నుంచి అమలు చేయాలని కోరారు. సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న కేజీబీవీ రెసిడెన్షియల్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని రెగ్యులర్ చేసేంతవరకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలన్నారు.

### శ్రీ వారి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయండి

**మందమర్రి టౌన్, మే 16, సూర్య మేజర్ న్యూస్.**

వైకుంఠ పురంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ పూజారి గోవర్ధనగిరి అనంత ఆచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు గురువారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందమర్రి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అంగరంగ వైభవంగా మే 16 నుండి 23 వరకు రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనాలతో బ్రహ్మోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, మే 19న శ్రీ శ్రీనివాస కళ్యాణం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తితత్వాన్ని చాటాలని కోరారు. మే 18న సాయంకాలం పట్టణంలోని యాపల్ ఏరియా ఎల్లందు క్లబ్ లోని సింగరేణి ఏరియా జీఎం దంపతులు ఏ సవితా- మనోహర్ ల గృహం నుండి ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మే 16 నుండి 23 వరకు ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, యజ్ఞాలు నిర్వహించడం జరుగుతుందని పట్టణ ప్రజలు, భక్తులు పూజా కార్యక్రమాలలో పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామివారి కృపకు పాత్రులు కావాలని, ఆధ్యాత్మిక జీవన శైలిని అలవరచుకుని సమాజానికి ఆదర్శప్రాయంగా నిలవాలని కోరారు.



ప్రపంచ జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని

## పురస్కరించుకొని డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ




**మందమర్రి టౌన్, మే 16, సూర్య మేజర్ న్యూస్.**

దోమల ఉత్పత్తికి నిలువ నీరే ఆధారమని, డెంగ్యూ నివారించేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోనే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని ప్రభుత్వ వైద్యుడు రమేష్ సూచించారు. గురువారం ప్రపంచ జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంతో పాటు మండలంలోని ఆరోగ్య ఉపకేంద్రాలలో డెంగ్యూ వ్యాధిపై వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యుడు రమేష్ మాట్లాడుతూ దోమ కాటు ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు బోదకాలు వ్యాధులు వ్యాధిగ్రస్తుల నుండి ఆరోగ్యవంతులకు సంక్రమించే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. దోమలు మూతలు లేని నీటి నిల్వలపై మాత్రమే గుడ్లు పెడతాయని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని, దోమలను నిర్మూలించి, దోమకాటు నుండి రక్షణ పొందాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిలువ లేకుండా చూడాలని, పనికిరాని పాత్రలు, టైర్లు, బకెట్లు, కొబ్బరి బొండాలు వంటివి ఇంటి పరిసరాల్లో లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతిరోజు పొడి దినం పాటించి, నీటి నిలువలను శుభ్రపరిచి, ఆరబెట్టి తిరిగి నింపుకోవాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని సూచించారు. డెంగ్యూ వ్యాధి ఏడిస్ ఈజిప్టి అనే దోమ కాటు వల్ల వస్తుందని, ఈ వ్యాధి సోకినప్పుడు తీవ్రమైన తలనొప్పి, జ్వరం లక్షణాలు కనిపిస్తాయని, వ్యాధి లక్షణాలు కనిపిస్తే దగ్గరలోని ప్రభుత్వ వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ గంగాధర్, ఎంఎల్హెచ్పి స్పందన, స్టాఫ్ నర్సులు రేవతి, ఫార్మసిస్ట్ స్రవంతి, ఓపి ఏఎన్ఎం మంజుశ్రీ, హెల్త్ అసిస్టెంట్ కుమార్, రాము, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి కృష్ణ మందిర్

## గల్లీలో నిత్యం నరకం

- ప్రజలకు పార్కింగ్ కష్టాలు - వాహనాలను

ఇష్టారాజ్యంగా నిలపడంతో పాదాచారులు అవస్థలు

**బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 16 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లిలోని కృష్ణ మందిర్ గల్లీలో వాహనదారులకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇరువైపులా షాపులు ఉన్నా, పార్కింగ్కు స్థలం లేక ఎక్కడబడితే అక్కడ షాపుల ముందు టూ వీలర్ &కార్లు పార్క్ చేయడం వల్ల అటు ఇటు నిత్యం తిరిగే వాహనాలకు అంతరాయం కలిగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇదే గల్లీలో నిత్యా పిల్లల హాస్పిటల ఉండడంవల్ల ఆరోగ్యం బాగాలేక ఈ గల్లీలో వస్తే వారికి ట్రాఫిక్ జామ్ కావడం వల్ల ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని. దీనికి సంబంధించిన పోలీస్ అధికారులు తక్షణమే షాపుల ఇరువైపులా పార్కింగ్ చేసే బండ్లపై చర్యలు తీసుకోవాలని ఏ షాపు ముందు అయినా పార్కింగ్ చేయకుండా పోలీసు శాఖ వారు అక్కడి షాప్ యజమానులకు చెప్పి అక్కడ పార్కింగ్ పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



సూర్య www.suryaa.com


# వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,మే16, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్తో కలిసి మంచిర్యాల రాజస్వ మండల అధికారి



వి.రాములు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 136, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 89, మెప్మా ఆధ్వర్యంలో 10, డి.సి.ఎం.ఎస్. ఆధ్వర్యంలో 51 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల మేరకు రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు 12 వేల 722 మంది రైతుల వద్ద నుండి 84 వేల 544 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 186 కోట్ల 25 లక్షల రూపాయలు జమ చేయవలసి ఉండగా ఇప్పటి వరకు 5 వేల 96 మంది రైతుల ఖాతాలలో 73 కోట్ల 2 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 7 వేల 554 మంది రైతుల వివరాలు ట్యాబ్లలో నమోదు చేయడం జరిగిందని, మిగతా వివరాలను తక్షణమే ట్యాబ్లలో నమోదు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా ధాన్యం తరలించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు 78 వేల 931 మెట్రిక్ టన్నుల ధాన్యం తరలించడం జరిగిందని తెలిపారు. ధాన్యం తరలించేందుకు అవసరమైన గన్నీ సంచులు సరిపడా అందుబాటులో ఉన్నాయని, వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం తడవకుండా టార్పాలిన్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. రైస్ మిల్లులకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా రైస్ మిల్లుల యజమానుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాల నుండి లారీల ద్వారా తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకొని వాహనాలను తిరిగి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైస్ మిల్లుల వారిగా కేటాయించిన సి.ఎం. ఆర్. లక్ష్యాలను సాధించడంలో ఏమైనా సమస్యలు తలెత్తినట్లయితే త్వరగా పరిష్కరించి లక్ష్యాలను పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ట్యాబ్ ఎంట్రీ, సి.ఎం.ఆర్. ప్రక్రియ నిర్వహణ వివరాలతో ప్రతి రోజు నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### నిర్దేశిత లక్ష్యాలను

# త్వరగా పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి,మే16, సూర్య మేజర్ న్యూస్ :**

రైస్ మిల్లులకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో గల శ్రీసాయి మణికంట ట్రేడర్స్ రైస్మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల మేరకు రైతుల వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు చేసిన



ధాన్యాన్ని జిల్లాలో ట్యాంగింగ్ చేయబడిన రైస్మిల్లులకు ఆయా మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా తరలించడం జరుగుతుందని తెలిపారు. రైస్మిల్లులకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా రైసిమిల్లుల యజమానులు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారుల సమ్వయంతో చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాల నుండి లారీల ద్వారా వచ్చిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకొని వాహనాలను తిరిగి పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైసిమిల్లుల నిర్వాహకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పనులు పూర్తి చేయాలి -జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల టౌన్,మే 16,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించే దిశగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి పనులను విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని కొత్తపల్లి, కొత్తగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, యు.ఆర్.ఎస్. -మంచిర్యాలపాఠశాలల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఆకస్మిక తనిఖీ చేసి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలతో నాణ్యమైన విద్యను బోధించేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేయాలని తెలిపారు. త్రాగునీరు, మూత్రశాలలు, శౌచాలయాలు, విద్యుత్ సౌకర్యాలతో పాటు అవసరమైన మరమ్మత్తు పనులు నాణ్యతతో చేపట్టాలని, పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్ మండల విద్యాధికారి పోచయ్య,సమన్వయకర్త సత్యనారాయణమూర్తి,ఇంజనీర్ రాజేశ్వర్రెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,సంబంధిత అదికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యా సంవత్సరం ప్రారంభంలోగా ఏకరూప దుస్తులు సిద్ధం చేయాలి-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల టౌన్,మే 16,సూర్య మేజర్ న్యూస్ :**

2024-25 విద్యా సంవత్సరంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థినీ, విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. జిల్లాలోని అన్ని మండలాలకు పంపిణీ చేసేందుకు జిల్లా కేంద్రంలోని భవిత కేంద్రానికి చేరుకున్న ఏకరూప దుస్తుల క్లాత్ నిల్వలను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం పున:ప్రారంభం రోజునే విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేయడాన్ని లక్ష్యంగా నిర్దేశించుకొని పూర్తి చేసే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని, సంబంధిత విభాగాలను సమన్వయం చేస్తూ ప్రణాళికబద్దంగా పనులు చేపట్టాలని తెలిపారు. గ్రామీణాభిశృద్ధి, మున్సిపల్, విద్యాశాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఏకరూప దుస్తుల క్లాతన్ను మండల పాయింట్కు చేర్చి అక్కడి నుండి కుట్టు కేంద్రాలకు తరలించి త్వరగా తయారు చేసే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. మండల విద్యాధికారులు ప్రతి రోజు దుస్తుల తయారీపై పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పోచయ్య, విద్యాశాఖ సమన్వకర్తలు చౌదరి సత్యనారాయణమూర్తి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా శిక్షణ శిబిరాన్ని తనికి చేసిన జీఎం

**శ్రీరాంపూర్, మే 16, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ సంజీవరెడ్డి ప్రాణహిత మైదానంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగులకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూనే వారి పిల్లలకు వేసవి క్రీడా శిబిరాలను నిర్వహిస్తూ వారిని వివిధ క్రీడాంశాలలో నైపుణ్యాన్ని అందించడం జరుగుతుందని, దీనిని ప్రతి ఒక్క క్రీడాకారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డీజీఎం పర్సనల్ రాజేశ్వర్, సీనియర్ పి ఓ పి కాంతారావు, స్పోర్ట్స్ హానరరీ సెక్రటరీ సృజన్ పాల్, స్పోర్ట్స్ సూపర్వైజర్ చాట్ల అశోక్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ తోట సురేష్, ఫుట్బాల్ శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

